కథాసాహిత్యం

విచిత్రప్రపంచం

ఏలేశ్వరంలోవున్న నా మిత్రులను కొందరను కలుసుకొని తిరిగి కాకినాడకు బయలుదేరాను. చాలా సేపటివరకు కాకినాడకు వెళ్ళే కారు రానేలేదు. మధ్యాహ్నం అవుతోంది. కాకినాడనుండి అడ్డతీగలకు పోయే పెట్రోలుబస్సు వచ్చినది. పోనీ ఆవేళ అడ్డతీగలలో మన్యపు సంతగదా అనుకొని ఆబస్సు ఎక్కాను. సంధ్యవేళకు సంతకు చేరుకొన్నాను. నేను అలాటి సంతలను చూడటం అదే ప్రథమం. మన్యంనుంచి దిగుమతి అయ్యే సరకులన్నీ రాసులుపోసి దొరలు అమ్ముతున్నారు. కుంకుళ్లు, చింతపండు బుట్టలు, పనసపళ్ళు ఏమూల చూచినా ఇలాంటివే కనబడుతున్నాయి. బేరసారాలు సాగించేటపుడు మన్యపు దొరల సంభాషణ ఊరికే చెవులప్పగించి విన మనసు కలుగుతుంది.

క్రమంగా ప్రొద్దు క్రుంకుతోంది. అప్పుడప్పుడు కోయవాళ్ళు కొండదొరలూ గూడా ఆసంతలకు వస్తూంటారని వినికిడి. సంత ముగ్గిందని చెప్పవచ్చు. సరుకుల్ని కొనుక్కొన్నవాళ్లు బుట్టలు కట్టించుకొంటున్నారు. కొంచెం కొంచెంగా చీకటి పడుతోంది. సంతస్థలంనుండి కొంచెం దూరంగా వస్తూంటే దారిప్రక్కన ఒక పాక కనబడింది. గుమ్మంలో బుడ్డిదీపం వెలిగించబడి ఉంది. కిరసనాయిలు మంచిది కాదేమో వత్తి బొడ్డుకట్టి వెలుగును అణచివేస్తోంది. పాకలో ఏముందో చూద్దామని లోపలికి వెళ్లాను. ఇద్దరు వ్యక్తులున్నారు. మసకచీకటి, బుడ్డివెలుతురు వీటిమధ్య వారిని గుర్తుపట్టడం కొంచెం కష్టమైంది. ఒకడు పురుషుడు; ఇంకొక స్త్రీ ఆమెను [illegible]. మహా అంటే పదిహేను లేకపోతే పద్దెనిమిది. కోక కట్టుకోడం క్రొత్తో లేక చేతకాకనో వింతగా ఉంది. ఆమె వస్త్రధారణం పచ్చనిదేహచ్ఛాయ, మెడలో పూసలపేరు, రవిక లేదు. ఆ మసక చీకటిలో నాకంటికి ఆమె ఒక కోయపిల్లలా కనుపించింది. ఇక అతడు కోయవాడే. 80ఏళ్లుంటాయి. చాలామంచి వాడనుకోవచ్చు. చీకటిలో కలసిపోయేశరీరకాంతి. 'బాబుగారూ! ఇలా రండి' అన్నాడు. అతని కంఠస్వరం నన్ను చకితుణ్ణి చేసింది. ధైర్యంతో లోపలికివెళ్లాను. అతడు మాట్లాడే ధోరణినిబట్టి మా బోటివాళ్ళతో ఇదివరలో పరిచయం గలిగి ఉన్నట్లే అనుకొన్నాను. నాతో మళ్ళీ అన్నాడు "బాబూ! చాలా అన్యాయం జరిగిపోతోంది; ఈపిల్లదాన్ని రక్షించాలి మీరు ఎంతైనా పుణ్యముంటుందండి." "ఏమిటీ విశేషం?" అని ప్రశ్నించా. నన్ను దగ్గరకురమ్మని సైగచేసి అంతకు క్రితంనాడే కొందరు కోయవాళ్లు యక్కడో కొండకోయలో ఉంటే ఆ పిల్లని దొంగిలించి తెచ్చారనీ, తనను ఆపిల్లకి కాపుంచి అప్పుడే కల్లుత్రాగి రావడానికి వెళ్ళారనీ, కల్లుత్రాగివచ్చి ఆపిల్లని రాత్రివేళ నానాహింసలూ పెడతారనీ, ఎలాగైనా దాన్ని రక్షించి పుణ్యంగట్టుకోవాలనీ నాతో రహస్యంగా చెప్పాడు. వెంటనే నేను ఈపిల్లను తీసుకెళ్ళాలని నీ కోరికా? అన్నా. "ఏం జేసినాసరే దీన్ని రక్షించాలండయ్యా" అన్నాడు. వెంటనే జేబులోంచి ౫ రూ॥ కాగితం తీసి వాడి చేతుల్లో పెట్టి ఆపిల్లను నాతో రమ్మని సంజ్ఞచేశాను. నన్ను చూడగానే కొంచెం తటపటాయించినా తర్వాత నాతో రావడానికి అంగీకరించినట్లు ఆమె నన్ను వెంబడించింది.

గుమ్మందాటకుండానే మళ్ళీ నన్ను పిలిచాడు అతడు. ఎందుకూ? అని అడిగాను. "అయ్యా! ఈమె చాలా చిత్రమైన పిల్ల — ఎలాగో ఈ ముక్కంటినీకు పెట్టకుండా ఉండేటట్లు చూడాలి మీరు" అన్నాడు. వాడిమాటల్లో అంతర్యం నాకు బోధపడలేదు. ఆమే, నేనూ చరచరానడిచి ఒక షావుకారుగారి అరుగుమీదకు చేరుకొన్నాం. "రాత్రి వేళ — ఏమున్నా [illegible] భోజనం దొరకదు" అన్నాను. ఆమె ఏమీ మాట్లాడలేదు. ఎంతో ప్రయత్నించినా ఆమెను మాట్లాడించలేకపోయాను. దుఃఖసోంద అంటే అదీ లేనాడు. రాత్రికి కాట్లోనూ రాలేదు. చివరకు [illegible] కాకినాడకు పోయే లారీ ఒకటి వచ్చింది. లారీలో ఆ బుట్టలపైనే కూర్చుండాం కాకినాడ మమ్మల్ని చేరవెయ్యమని డ్రైవరును బ్రతిమాలుకొన్నా. ఆమెను కారులో ఎక్కించేసరికి మా [illegible] వచ్చారు. నాకూ, ఆ డ్రైవరుకీగూడా ఆమె చర్యలు ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించాయి. లారీలో ఆమె ఒక మూలన చదికిలబడింది. అంతా చీకటి; దుమ్ము, పడుతూలేస్తూ ఎంతసేపు ప్రయాణం చేశామో! తెల్లవారుఝామున నాలుగు గంటలకు కాకినాడ చేరుకున్నాం. ఇంటికెళ్ళే సరికి గంటకాలం పట్టింది. ఆమెను ఒక గదిలో పడుకోమని ప్రక్క చూపించి నేను వసారాలో పడుకున్నాను. ఇంట్లో రెండోవారెవరూ లేరు. రాత్రిపడ్డ శ్రమవల్ల గాఢంగా నిద్రపట్టింది.

మరునాడు లేచేసరికి తొమ్మిదిగంటలయింది. ఆమె గదివైపు చూడకుండానే కాలకృత్యాలు తీర్చుకొని కాఫీ త్రాగి ఆమెకు గూడా టిఫెనూ, కాఫీ తీసుకువచ్చాను. అప్పటి కింకా లేవనేలేదు. తలుపు తట్టగా తట్టగా తెరచింది. ఆమె వైఖరి నాకు అర్థం కావడంలేదు. 'ముఖం కడుక్కో' అన్నాను. కళ్లు అటూ ఇటూ త్రిప్పుతూ ఏదో మాట్లాడటం ప్రారంభించింది. 'కాఫీ – టిఫెనూ తీసుకుంటావా' అని అడిగాను. అవుననూ అనదు, కాదనూ అనదు. ఇంతలో ఆఫీసుకు పోయేవేళయింది. బట్టలు వేసుకొని ఆఫీసు కెళ్ళిపోయాను, ఆఫీసులో ఉన్నానన్నమాటేగాని ఇంటిమీదే ధ్యానం. ఆపిల్ల వున్నదో లేదో తీసుకు వచ్చేటపుడు ఆలోచించనైనా లేదే-ఈమెతో ఉండడం ఎలా? ఆఫీసునుండి భోజనంచేసి ఇంటికివచ్చాను. ఆమె కాఫీగాని టిఫెనుగాని తీసుకోలేదు. మరి సాయంత్రంవాకా ఎలా ఉండగలిగిందా అనుకొన్నా. రాత్రి సంతనుంచి వచ్చేటపుడు పనసతొనలు, నారింజపళ్లు కొనుక్కువచ్చాను. వాటిని ఆమె గదిలోనే వుంచాను. సాయంత్రానికల్లా బుట్టలో సగానికి ఖాళీ అయిపోయాయి. అయితే ఈమెను ఇలా పళ్లుపెట్టి ఎన్నాళ్లు మేపడం? ఆమెభాష నాకురాదు. మన మాట ఆమెకు తెలీదు. నేను చూసేటప్పటికి జ్వరంతో బాధపడే మనిషివలె తలవాద మస్తకమూ కప్పుకొని ఉంటుంది.

క్రమంగా రెండురోజులు గడచాయి. ఆమె ఎప్పుడూ ఏదో ఆవేదన పొందేదానిలాగనే ఉండేది. మూడోనాడు ఒక దాసీదాన్ని తీసుకువచ్చాను. దాసీదాన్ని చూడడంతోనే ఎంతో అవమానం పొందినట్లు ఆమె క్రుంగిపోయింది. విశ్వప్రయత్నంచేసి దాసీమనిషిని ఉంచుకోవడానికి తన అసమ్మతిని తెలియచేసింది. పనిమనిషితో ఉండడానికి ఆమెకంత సిగ్గూ ఆవేదనా ఎందుకో– పోనీలే అనుకొని దాసీని పంపించేశాను. ఆమెతో ఉండడం ఒక విధంగా నాకు ఆనందమూ మరోవిధంగా దుఃఖమూ కలిగించింది. పదిరోజులు గడచేసరికి సంజ్ఞల రూపంలో అదీ ఇదీ తెలుపుతూ ఉండగలిగింది. ఎన్ని చెప్పినా తన గదినుండి బయటకు రావటానికిగానీ బాహ్యప్రపంచంలో మసలటానికిగానీ సమ్మతించలేదు. అపక్వాహారమే ఆమె భుజించేది. ఎప్పుడూ రవిక తొడుక్కొనేది కాదు. దుప్పట్లు శాలువలూ కప్పుకొని పడి ఉండేది. ఆమెకయిష్టం ఏదైనా కలిగితే బిక్కమొగం వేసి కూనిరాగాలు ప్రారంభించేది. చంటిపిల్లలు ఏడ్చి తమ కోర్కెలు తీర్చుకొన్నట్లు ఆమె దుఃఖాన్ని ప్రయోగించి నన్ను లొంగదీసేది. ఆమెకంటు తడిబెట్టదాన్ని నామనస్సు ఎంతమాత్రం సహించేదికాదు. ఆమెతో [illegible] విషయాలు చెబుదామనుకొనేవాడిని; ఆమెను మా స్నేహం [illegible] భావాలు ముఖక తెల్పేది. వాటిని ఆమెను వ్యక్తీకరించేసే [illegible] చేసేవాడిని. [illegible] మనభాషా, నవనవడేస్నేహమే కలిగించింది. [illegible] రాత్రి [illegible] పాఠం చెప్పేవాణ్ణి [illegible]. ఆమె తో చాలాసేపు [illegible] లేదు. [illegible] లో ఎంతసేపు పడుతున్నా [illegible] అనిపించేది కాదు; కాని నాతో ఉన్నంత కాలమూ ఆమె [illegible]లానే ఉండేది. స్వప్నంగా ఆమెకంట్లో [illegible], [illegible]లో, భయం, వణుకు; మరీ నేనెక్కువకాలం తనచెంతవుంటే దుఃఖమూ–ఇలా నన్ను కించపరచేవి ఆమెలక్షణాలు.

నెలరోజులు ఇలా సాగిపోయాయి. లోకం నన్నుగూర్చి ఏదో గుసగుసలాడుకొనేది. ఆనోటాఆనోటా ప్రాకి ఈసంగతి మా మామయ్యకు గూడా తెలిసింది. ఒకనాడు ఆఫీసుకి వచ్చిపడ్డాడు అకస్మాత్తుగా. ఈమెను తీసుకురావడానికి ఆరుమాసముల క్రితమే నాకు వివాహంజరిగింది. లోకం మా యిద్దర్నిగురించి యెన్ని కథలల్లుకొందో మేంమాత్రం వాటిని లెక్కచెయ్యలేదు. ఆవాళ మామయ్యనన్ను ఎగాదిగా చూసి కొరాలూ మిరియాలు నూరుతూ "ఇలాంటి ఊహలున్నవాడవు పెళ్లెందుకు చేసుకోవాలి? నా పిల్లగొంతు కొయ్యడానికా" అన్నాడు. నాకు నవ్వొచ్చింది. "నీకదంతా తెలీదు మామయ్యా! సాయంత్రం సావకాశంగా చెబుతాను. బజారులో ఉంటావుగా–" అన్నాను. కోపం ఆగలేదు ఆయనకి. కళ్లవెంబడి నిప్పులు రాలుస్తూ "సరేలే" అని వెళ్లిపోయాడు. ఆఫీసునుండి బయటపడేసరికి ఆలస్యమయింది. ఆరుగంటలకు బజారు చేరుకున్నాను. అప్పటి మామయ్యధోరణీ, ప్రసంగమూ నన్ను వెర్రెత్తించాయి. మధ్యాహ్నపు వైఖరి ఇప్పుడు ఆయనలో లేదు. ఆశ్చర్యమూ, ఆవేదనా, భయమూ ముఖంలోంచి ఉబుకుతున్నాయి. అక్కడే ఉన్న అరుగుమీద కూర్చున్నాం. మామయ్య ప్రారంభించాడు.

శ్రీబుద్ధవరపు వెంకటరత్నం గారు

"అయితేనే విన్నది అక్షరాలా నిజమన్నమాట; అబ్బాయీ ఆ వనదేవత ఎవర్రా? కాకపోయినా సిగ్గూబిడియమూ ఉండనక్కరలేదూ? పదిహేడేళ్ళవయస్సులో ఉన్న పడుచుపిల్ల పట్టపగలు ఆ వసని గుడ్డలువిప్పుకొని పెరటిలో గంతులేస్తూంటే – రామరామ ఎవరైనా విన్నా చూసినా ఏమనుకొంటారు? నీకెలా దాపురించిందిరా నాయనా యీ దెయ్యం? మా పిల్లసంసారం కొల్లగొట్టడానికి – బాగా ఆలోచించుకో – పెళ్లయినవాడవు గదా ఇంక పెళ్లాంతో ఉండాలా అక్కర్లేదా?" అంటుంటే మాటకు అడ్డుతగిలాను. ఆయన అలా ఆమెనుమాడడం నాకు నచ్చలేదు. ఇంటికెందుకెళ్లాలి? మళ్లీ మరోఆలోచన– అయినా ఆమె అలాగంతులేస్తుందా – ఎంతో నెమ్మది. హావభావ ప్రకటనలు గలది. యౌవనవతి. మరొకందుకు మామయ్య ఆమెను అలా మాడినందుకు నాకు చాలా కోపంవచ్చింది. ఇంక ఎంతమాత్రం సహించలేకపోయాను. "పోనీలే మామయ్యా! నీకిష్టంలేకపోతే నీకూతుర్ని పంపక. ఇంతేగా–ఇంకో ఏడాదిదాకా యీ ప్రస్తావన తేవద్దు. తెలియనిమూగులు యీ లోకంలో ఏదో ఆడిపోసుకొంటే నీ తెలివి అంతా ఏమయింది?" అంటూ ఇంక ఆయనతో మాట్లాడక చరచరా నడిచిపోయాను. మామయ్య కిక్కురుమనకుండా వెళ్లిపోయాడు. కోపంలోపడి అలా అన్నానన్నమాటే గాని ఇదంతావింటే నాసరూ ఏమనుకుంటుందో, ఆమె ఈ తప్పుకు గాని సమ్మి ఎంత బాధపడుతుందో అని ఆలోచిస్తూ ఇల్లు చేరుకున్నాను.

ఎప్పటిలాగనే పాఠం ప్రారంభించాను. అవాళ ఆమె ఎందుకో మొదటినుంచీ దుఃఖంతోనే ఉంది. ప్రయత్నించి కారణం గ్రహించాను. బహుశా వీధితలుపు గడియవేసి ఉంటే పెరటివైపు వచ్చి స్నానంచేసి, బట్టలు ఆరవేసుకొంటూన్న సమయంలో మామయ్య యీమెను చూడడం పసికట్టిందేమో–వివిధాల ప్రయాసపడి ఆమె ఈ సంఘటనను నా ముందు చిత్రించగలిగింది. నేనిది గ్రహించానని తెలుసుకొంది. కళ్లలోని మెరపులతో తన కుతూహలాన్ని ప్రకటించింది. [illegible] చక్కగా ఆమె మనభాష [illegible] చిన్న చిన్న [illegible] వాక్యాలూ – ఇంటిలో వాడుకొనే సాధారణ విషయాలూ తెలుసుకొంది. ఆమెను 'లతా!' అని పిలిచేవాణ్ణి. కొన్నాళ్ళకు అది [illegible] నేను పెట్టిన ముద్దుపేరని గ్రహించి [illegible] పోయింది. ఇలా మా జీవితంతో కాలంగూడా కదలిపోతోంది.

ఒకనాటి సంఘటన నాలో [illegible] లేవదీసింది. ఎన్నడూ లేని ఆలోచన నాకు ఆనాడు స్ఫురించింది. అర్ధరాత్రి వేళ – లత ఏమి చేస్తుందో చూడాలనిపించింది. గదితలుపుల [illegible] వింటున్నాను. ఆమె శ్రద్ధగా పాఠం చదువుకొంటోంది. నాకు కుతూహలం ఇనుమడించింది. ఆమెనుపిలిస్తే [illegible] ఆవేదన. ఆమెకు యిష్టం ఉండదేమో. ఇప్పుడు గనుక ఆమె దుఃఖించడం ప్రారంభిస్తే తెల్లవార్లూ మనోవేదనతో నాకు నిద్రపట్టదు. ఒకగంటసేపు అలా గడిపాను. క్రమంగాస్వరం మందగించింది. లైటు మాత్రం వెలుగుతూనే ఉంది. స్విచ్ ఆఫ్ చెయ్యడం మరచి అలాగనే నిద్రపోయిందో యేమో– కొంతసేపటికి నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ ఆవెలుగులో ఆమె ఉచ్ఛ్వాసనిశ్వాసాలు ప్రస్ఫుటంగా బయలుదేరుతున్నాయి. అప్పటివరకూ తలుపుత్రోయడానికి సంకోచపడ్డట్లు ఉన్న నాచేతులు విడిపోయినట్లనిపించింది. తలుపు నెట్టబోయాను. పాపం! అమాయకపు పిల్ల పాఠం చదివే శ్రద్ధలో లీనమై ఆవాళ తలుపుగడియ వేయనేలేదు. అప్రయత్నంగా తలుపులు తెరచుకొన్నాయి. [illegible] చేస్తున్నవానికివలె ఆపాదమస్తకం వణకసాగింది. ఎలాగవర్ణించడం. పద్దెనిమిదేళ్ళ పడుచు–నిండు యౌవనం– ముగ్ధ – అందాలరాశి – ఏపాపమూ ఎరుగని చక్కనిముఖపద్మం – అలసి ఉన్నట్లుంది – నిద్రబాగా పట్టింది. కాని ఆమెవివస్త్ర అయిఉంది. మంచంపై పాన్పుతప్ప ఇంకేమీ లేదు. విద్యుచ్ఛక్తి కాంతులతో మేళవించిన ఆమె నవయౌవన దేహకాంతి తళతళ మెరసిపోతోంది. చదివిచదివి పుస్తకంహృదయంపై వుంచుకొని విశ్రమించింది. నాలో ఆక్షణంలో ఊహాసంఘర్షణ బయలుదేరింది. భవితవ్యాన్ని ఆజ్ఞాపించమని నా దేహం మనస్సును కోరుతుంది. "చేతనున్న నిండు ఫలాన్ని జారవిడుచుకు. కుసుమాన్ని ఆఘ్రాణించి మధువును సేవించు" అంటోంది ఒకప్రక్క వాంఛ. మరొకప్రక్కనుండి నిర్మలమైన హృదయం నివారిస్తోంది. "ఈ ముద్దరాలిని రక్షిస్తానని మాటయిచ్చి తీసుకువచ్చావు. ఏ దారుణంనుండి ఈ అబలను రక్షించమని కోయవాడు నిన్ను కోరాడో ఆ దారుణానికే నీవూ పాల్పడితే సభ్య అసభ్య జగత్తులకు గల తేడా"——నేనింక సాహసించలేకపోయాను. చప్పుడు కాకుండా వెనుకకు అడుగు వేసుకొంటూ నెమ్మదిగా తలుపు జారవేశాను. ఎంత చప్పుడు కాకుండా మూద్దామనుకున్నా తలుపు క్రిరుమంటూ నా దొంగతనాన్ని బయటపెట్టింది. ఏమీ ఎరుగనట్లు మంచం మీద వాలి దొంగనిద్రపోతున్నా.

అమాత్రపు చప్పుడుకే లత మేల్కొంచింది ఎలా గుర్తించిందో నేను తనగదిలో ప్రవేశించి ఏదో తన సంపత్తిని దొంగిలించినట్లు చరచరా నా మంచం దగ్గరకు వచ్చి గుండెలపై చెయ్యివేసింది. అప్పటికే వణకుతున్న నా హృదయ వేగం ఆమె కరస్పర్శకు మరింత హెచ్చు అయింది. ఏమనుకుందో! గభాలున నేను కప్పుకొన్నదుప్పటీ ముసుగును తొలగించి "ఈ దొంగతనం ఎన్నాళ్ళనుంచి చేస్తున్నావు? ఇలా చేయడం న్యాయమేనా? పోనీ నీకు ఏదేనా ఊహ ఉంటే ముందుగానే ఎందుకు చెప్పావు కావు"? అన్నది. వెంటనే కోపాన్ని విదిల్చివేసుకొంది. కళ్ళ వెంబడి నీళ్లు జలజల కారుతూ నా వక్షాన్ని తడుపుతున్నాయి. ఇన్నాళ్ళనుండీ నా కన్నీటి ప్రవాహం నీ హృదయంతాపాన్ని చల్లార్చలేకపోయిందా అన్నట్లు ఆమె దీనాతిదీనంగా చూడసాగింది. ఏమనాలో నోరు రాలేదు నాకు. మనస్సు పరిపరివిధాల పోతుంది. అలా చాలాసేపు నిలచి ఆమె చటాలున గదిలోకి పోయింది. ఎంత ప్రయత్నించినా నాకు ఆనాడు నిద్రపట్టలేదు. మామయ్య నన్ను కలుసుకొని వెళ్లిన నాటినుండి సరోజిని దగ్గరనుండి ఉత్తరాలు రావడంలేదు. మామయ్య అయినా మళ్లీ కనుపడలేదు. ఇటు లత స్థితి ఇలా పరిణమించింది. లతను పెంచిపోషించి చిత్రంపజేసి పుష్పించిన ఆమె కుసుమ సౌరభాన్ని అనివార్యా అనుభవిద్దామని ఆశించి ఆమెను చేరదీస్తే కథ అడ్డంగా తిరిగింది. ఇంతకూ లతయొక్క కథ నాకు తెలియదు. ఎలా తెలుసుకోవడం? సంవత్సరం గతించిపోయినా ఆమెను గురించి ఎవరూ నాదగ్గరకు రాలేదు పోనూలేదు. ఇదంతా నా భవితవ్యాన్ని ఎలా ఉంచుతుందో? ఇంకా ఇంకా ఎన్నో భావతరంగాలవల్ల నాలో చెలరేగిన రూపాలు తీవ్రతరమై పోయింది.

కాలం గడచిపోతోంది. లత ప్రయత్నించి చక్కగా మాటాడడం భావాలు ప్రకటించడం నేర్చుకొంది. అనేకనాళ్లు ఆమె ఇలా ఉండడానికి గల కారణాలు అడిగేవాణ్ణి. ఒకనాడు లత అంది "ఈ వేళ మధ్యాహ్నం ఆఫీసునుంచి పెందరాళే వస్తే మీతో సావకాశంగా చెబుతాను." ఆ మాట నాకు ఎంతో హాయిని కలిగించింది. ఈనాటికి ఒక రత్నపేటికను తెరచి అనర్ఘ్యమైన మణిని చూడబోతున్నంతగా మనస్సు ఆనందంతో [illegible]రిసింది. లత చెప్పినట్టుగానే ఆఫీసులో పని తొందరగా పూర్తిచేసుకొని ఇంటికివచ్చాను. తలుపులన్నీ బిగించి తన గదిలోనికి రమ్మంది. అలాగే చేశాను. లత చెప్పడం ప్రారంభించింది. "స్వేచ్ఛాజీవితాన్ని కోల్పోయి నేనిప్పుడు పంజరంలో చిలుకలా ఉన్నా. పుట్టి పెరిగినది ఒక ప్రపంచం – నీవు నన్ను తీసుకవచ్చిన నాటినుండీ స్వాతంత్ర్యాన్ని కోల్పోయి బానిసనయ్యాను. సూర్యరశ్మిసోకకుండా లతను చీకటిలోనే ఉంచి [illegible] వృద్ధిపొందుతుందా?" అని నాకళ్ళలోకి చూస్తూ ప్రశ్నించింది. నాకా ప్రశ్న బోధపడలేదు. మళ్ళీ ఆమె ప్రారంభించింది. "మాలోకంలో జీవులు నిరాటంకమైన జీవితాన్ని వాంఛిస్తారు. కుచ్ఛితమైన భావాలతో, ఈర్ష్యాసూయలతో విపరీతమైన అనుమానాలతో కృత్రిమపు హద్దులనేర్పరచుకొని మీరంతా ముసుగుల్లో మసలుతూ ఎవరికివారే ప్రక్కింటివారికంటె అమితమైన ఆనందాన్ని పొందాలన్న స్వార్థంతోనిండి ఉంటారు. మేం విద్వేషాలకు అతీతంగా మానవుడు ప్రకృతిలో స్వేచ్ఛగా జీవించాలని కోరతాం" "అంటే?" నేను మళ్ళీ ఆమెను ప్రశ్నించాను. "మాలోకంలో మనుష్యులు మీకులాగ బట్టలు కట్టుకొని తిరుగరు– ప్రేమపక్షులవలె, శీతాకోకచిలుకలవలె, పూవు తుమ్మెదలవలె నిరామయ జీవితం మాది" ముగించింది లత. అప్పటిదాకా నాలో వ్యాపించిన చీకటిలో ఆమె తుది పలుకొక మెరపులా వెలిగింది. వెంటనే మంచులా విడిపోయింది నాలోసందేహం.

"నన్నిలా పెంచడంలో నీ ఉద్దేశ్యం? లతా కుసుమాన్ని ఆఘ్రాణించి సుఖిద్దామనేకదూ?" లత ప్రశ్నించింది. ప్రశ్న నన్నెంతో లోతుకు తీసుకుపోతోంది. ఆమె ఇలా అంటుందని అనుకోలేదు. ఈ ప్రశ్నలో ఎంతచమత్కారం, యుక్తి లత కళ్లతో నాపై ప్రయోగించింది. నాకిదో సవాలో అనుకున్నా. ఈ భావమే ఆమెలో ఉంటే ఆనాటి రాత్రి ఆమె అలా ఎందుకు సంచరిస్తుంది? లతయొక్క ప్రశ్న మళ్లీ నాలో ఆశను రెకెత్తించింది. అవునన్నట్లుగా తల ఊపాను. "అయితే నీవు ఈ సమాజంలో, ఈ లోకంలో నాతో జీవించాలంటే స్వేచ్ఛగా ఉండగల ధైర్యం ఉందా? అంది" "అంటే" మళ్ళీ ప్రశ్నించాను. "మాలోకంలోవలె ఎరమరికలు లేక సంపూర్ణస్వాతంత్ర్యంతో శీతాకోక చిలుకలవలె స్వేచ్ఛగా మనం ఎగరడానికి వీలవుతుందా?" అబ్బా లత ఎంతలోతుగా తీసుకుపోతోంది సమాధానం చెప్పడానికి నావళ్లు వణకుతోంది. లతతో ఇలా ఉంటేనే లోకం ఇంత ఆడిపోసుకొంటోందే. ఇక ఆమెకోరినట్లుగా స్వేచ్ఛగా విహరిస్తే ఇంకేమైనా ఉందా? నోటమాట రాలేదు.

"నేను ఈ పాడు యింట్లో గుడ్డలు కప్పుకొని ఎంతో బాధపడుతున్నా. అందుకే నీవలా పోగానే యీ దుప్పటి విసిరేసి ఈ కృత్రిమపు ఆవరణలో విహరిస్తూ లేని ఆనందాన్ని తెచ్చుకొంటున్నాను." అంది. లత నావైపు చూస్తూ నవ్వుతోంది. నా ధైర్యానికి ఒక పరీక్ష తెచ్చినట్లు ఒళ్లు మరచి ఠీవిగా కూర్చొంది మంచం మీద. "నువ్వు అనవసరంగా బాధపడకు– పోనీ ఓ మాట చెబుతా వింటావా?" అంది మళ్ళీ ఆశాకిరణం మెరసింది నాలో "ఏంటను" అన్నాను. "నీవు మాలోకానికి రా. అక్కడిదాకా నేనూబట్టలు కట్టుకొని వస్తా. నీవేమీ భయపడనక్కర లేదు. నువ్వు నాకు నేర్పినట్లే నా భాష కూడా నీకు నేర్పుతా, అంగీకారమేనా" అంది. ముఖంలో యుక్తి చాతుర్యం నాట్యమాడ సానుభూతి ముడివేసుకొన్నాయి లతకు. హఠాత్తుగా దెబ్బ తిన్నట్లయింది నా మనస్సు. ఇన్నాళ్లుండి వీళ్ళ భాష నేర్చుకోలేకపోయానే అని చింతించాను. "లతా! నీ ఊహ బాగుంది. సరే! ఏబాధలూ లేని ఆ లోకానికి నీవు తీసుకువెడతానంటే ఇకనేం" అన్నా. "అయితే ప్రయాణం ఎప్పుడూ?" ఆమె అడిగింది. "రేపే పదదాం – నేను దారి చూపుతాగా" అంది లత.

మరునాడు ప్రయాణానికి సిద్ధమవుతూంటే నాకు ఉత్తరం వచ్చింది. ఎవరో వణకుతూన్న చేతులతో వ్రాసినట్లు అక్షరాలు వాలిపోయివున్నాయి. "మీకోసం ఎన్నాళ్ళీ నిరీక్షణ? చిక్కి శల్యావశిష్టమై ఉన్న మీ సరూను ఇలా వేధించడం న్యాయమేనా? మీరు ఏ వనదేవతతో ఎలా విహరిపోయినా మీ అతిథియుల పాద సేవకైనా యీ దీనురాలు నోచుకోలేదా? ప్రతివారమూ [illegible] అని యీ పాపిష్ఠి నేత్రాలు విసిగి వేసారి కన్నీళ్లుకార్చి చివరకు ఇగిరిపోయి వాడిపోతున్నాయి. [illegible] కనీసం జాబుఅయినా వ్రాయకుండా ఉండడానికి నేనేచేసిన ద్రోహమేమో తెలియచేస్తే శిక్షక్రింద నా జీవితాన్ని నాశనం చేస్తాను. [illegible] పోని జీవించలేని స్త్రీ బ్రతుకు ప్రపంచానికో మోయలేని బరువు. ముత్యాలు మరపించి మీ [illegible]కరాలు యీ అంతిమ ఘడియల్లో నాకు ఆశారేఖలు ప్రసాదిస్తాయని ఆశించే – మీ సరూ" ఈ ఉత్తరం అంతా చదివితే సమయానికి లత సిద్ధమై వచ్చి "ఎక్కడనుంచి ఉత్తరం?" అని అడిగింది. "అబ్బే ఏమీలేదులే" అని దాచేశాను.

వెంటనే బయలుదేరాము అడ్డతీగల చేరుకొనేసరికి రాత్రి అయింది. వెన్నెలరాత్రిగనుక సునాయాసంగా వెళ్లగలమని లత ప్రయాణం సాగించమంది. కొంతమేర వెళ్లేసరికి రోడ్డువదలి అడవిత్రోవబట్టా. కొండల వెంబడి నడచి తెల్లవారేసరికి అరణ్యమధ్యానికి చేరుకున్నాం. కూడా తెచ్చుకొన్న పళ్ళు అవీ తిని మళ్ళీ నడక ప్రారంభించాం. దారిలో కొండవాళ్లూ కోయవాళ్ళూ మమ్మల్ని దూరంగా చూస్తూ నవ్వుకొనేవారు. మరునాటి రాత్రికి ఒకలోయ చేరుకున్నాం. ఆ లోయగుండా నడచిపోగా ఒక సరస్సు కనుపించింది. ఆ సరస్సుఒడ్డున కూర్చున్నాం. కొంతసేపటికి సరస్సు దగ్గరకి కొందరు మనుష్యులు వచ్చారు. వాళ్లను చూస్తూ నివ్వెరపడ్డాను. కలా నిజమా అనుకోవలసి వచ్చింది. లత చెప్పినట్లుగానే ఏబాధలూ ఎరుగని వాళ్లలాగ ఉన్నారు. ఆడుతూపాడుతూ అంతులేని ఆనందసాగరంలో మునిగి తేలుతున్నారు. క్షణంలో అంతా ప్రక్కలోయలోకి తప్పుకొన్నారు. వారిలో ఒకవ్యక్తితో లత ఏదో వారిభాషలో చెప్పింది. చంద్రుడు మమ్మల్ని చూసి నవ్వుతున్నట్లున్నాడు. గిలిగింతలు పెట్టినట్లు సరస్సులో నీళ్లు కదలుతూ చందమామను ఉయ్యాలలో ఊపుతున్నట్లున్నాయి. లత ఏమీ మాట్లాడడం లేదు.

ఎవరో యువకుడు గొంతెత్తి ఏదో అరుస్తూ సరస్సును సమీపించాడు. నెమ్మదిగా అవలిగట్టును చేరుకున్నాడు. అతని వైపు తదేకదృష్టితో చూస్తున్నాను. లత ఇంతలో తనవస్త్రాలను ఒలిచి ప్రక్కనే పారవేసి సరస్సు అవలిగట్టువైపు ఎలుగెత్తి అతనిని పిలుస్తూ పరుగెత్తింది. సరస్సులోని చందమామవలె నాహృదయం తొణికిసలాడింది. వెన్నెలలో చల్లగాలి విహరిస్తుంది. లత అలాగ పరుగెత్తి ఆయువకుని కౌగలించుకొంది. అప్పటిదాకా అతడు తోళ్లు ఆకులు కప్పుకొని మృగంలా వున్నాడు. శరీరం వింతగాఉంది. లత స్వయంగా అతనికట్లను విప్పింది. అతని కన్నుల వెంబడి నీళ్లు ధారగట్టి కొండరాతిపైబడి నెమ్మదిగాదొర్లి సరస్సులో చేరుతున్నాయి. లతయొక్క కన్నీరు గూడా ఆధారలో లీనమయింది. 'చూడూ! వారి పవిత్రప్రణయం!' అంటూ చందమామ నన్ను వాళ్ళవైపు మళ్లించాడు. చాలాసేపు వారిరువురూ ఏదో చెప్పుకొన్నారు. రహస్యమూ దాపరికమూ లేనట్లు ఇరువురూ బిగ్గరగానే మాట్లాడుకొన్నారు. లతయొద్ద వాళ్ల భాష నేర్చుకోకపోవడం వల్ల ఎంత పొరబాటు చేశాను అనుకొన్నాను. అతనిని ఓదార్చి చిక్కి శల్యావశిష్టమయిన అతని దేహాన్ని నిమిరి కొండరాతిపై కూర్చుండబెట్టి నా దగ్గరకు వచ్చింది లత.

నేను ప్రశ్నించకుండానే లతచెప్పడం మొదలుపెట్టింది "అతనిని నేను ప్రేమించాను. మీలోవలె వివాహం చేసుకొని నేను నీకు యావజ్జీవమూ బానిసగా ఉంటానని కంకణం గట్టలేదు. ఈ సరోవరంలోని నీటికంటె మామనస్సులు ఇంకా స్ఫటికాలవలె నిర్మలమైనవి. ఏడాదిదాటినా నేనెక్కడఉన్నా నా ప్రణయాన్ని ఇతడు కలలోనైనా శంకించలేదు. చూడూ! నేను తనప్రక్కలేనని తానుసుఖాన్ని త్యజించి శరీరాన్నంతా ఆకులలములతో కప్పుకొని [illegible] జేసుకొంటున్నాడు. రోజూ నాకోసం ఈకొండలోయలు ప్రతిధ్వనించేటట్లు గొంతుచించుకొని పిలుస్తున్నాడట. నామనస్సు ఎక్కడ ఎలాకవ పడుతోందో అని తానూ నావై ఉండే ప్రేమవల్ల తపన పడుతున్నాడు. మీలోకానికీ మాకూ ఇదే తేడా. భార్యనుమోసం చేసే భర్తలూ, భర్తలను మోసం చేసే భార్యలూ మాలో మచ్చుకైనా ఉండరు. సభ్యతాప్రపంచం అని చెప్పుకొంటూ మీలో [illegible]పనులకు పాల్పడేవారు వేలాదిగా ఉన్నారు. నీకు నేనన్నానంటే కోపమొస్తుంది కాని నన్ను గురించి నీవు శ్రద్ధ వహించినంతగా [illegible] సరోజని గూర్చి యోచించావా? పవిత్రమైన ప్రేమకు అన్నీ సమానమే మమ్మల్ని అసభ్యులని ఆటవికులని మీభాషలో [illegible]. మీలో నాగరికత అనే పరదాలో అమాయకులను మోసగిస్తారు" అంది. నాకప్పుడు ఏమిసమాధానమివ్వాలో లతతో ఏమనాలో తెలియలేదు. లత సరోజిని పేరు ఉచ్చరించగానే ఆయువకుని స్థానే నా హృదయంలో సరోజిని ప్రవేశించింది. ఊహాతీతమైన బాసను నా సరూ లేత హృదయం పొందుతూన్నదని గుర్తించగలిగాను. ఆయువకుడు నన్ను సమీపించాడు. నేను తనను చూడగానే నవ్వుతానని భ్రమించి నేను నవ్వకపోవడం చూసి తాను [illegible] మొదలుపెట్టాడు.

ఈ సంతోషసమయ సన్నివేశానికి సూర్యుడు గూడా చూడవస్తున్నాడని తెలుపడానికి వెన్నెల వెలవెలబోయింది. లతయొక్క బంధువులు నన్ను తమ నివాసానికి తీసుకువెళ్లారు. నాకూ వారికీ మధ్య ఉన్న అంతర్యం హాస్యరసానికి ఎంతోతావిచ్చింది. వారు ఉండేగుహలు, విహరించే పూదోటలు, ఒకటేమిటి,– ప్రకృతిశోభతో అన్నీ అలరారుతున్నాయి. దుఃఖమూ, దైన్యమూ, ఈర్ష్యాసూయలు ఎరుగని ప్రేమజీవులు–వారిది. అదొక విచిత్రప్రపంచం. ప్రతిచర్యానాకు ఆశ్చర్యాన్ని కలిగించిందనడంలో అబ్బురం లేదు. వంటలూ, తదితరగృహబాధలూ అక్కడలేనేలేవు ప్రకృతికాంత ప్రసాదించే సుభిక్షమైన ఆహారాన్ని అంతా భుజిస్తారు. పదిగంటలవేళకు లత నన్ను ఒక సుందర ప్రదేశానికి తీసుకెళ్ళింది. లత చాలాకాలంతర్వాత ప్రేమతో తనకై పలవించే ప్రియుణ్ణి కలుసుకొన్నందుకు వారి బంధువులంతా మహోత్సవం చేస్తున్నారు. ప్రకృతి అమర్చి అల్లిపెట్టిన పూలపందిరి, పూలకైరొదచేసేతుమ్మెదలు మామిడిచిగుళ్ళు మెక్కి కూతలతో గిలిగింతలు పెట్టేకోయిలలు, చిలకపలుకులు– అదొక భూలోకస్వర్గం– దేవకన్యలనంటి కన్నెపడుచులు కొందరు వచ్చి నృత్యం చేస్తున్నారు. లత నాకు ఒక్కొక్కటే వారి భావాలను తర్జుమాచేసి చెబుతోంది. మధ్యాహ్నవేళకు నాకు ఒక దొన్నెడు తేనె, వెదురుబియ్యం, కొన్నిఫలాలు ఆతిథ్యమిచ్చారు. లతబంధువులతో నన్ను గురించి ఏమేమో చెప్పింది. నేను ఆమెకు అమూల్యమైన సహాయం చేశానట... తన ప్రియుని తాను తిరిగి కలుసుకొనే భాగ్యం నేనే ఆమెకు కలుగజేశానట. వారి బంధువులు నా కెంతో కృతజ్ఞతను తెలిపి, మర్యాదచేసి ఇద్దరు విలుకాండ్రనిచ్చి నన్ను సాగనంపారు. నాకు వీడ్కోలివ్వడానికి లత నాతో కొంతదూరం వచ్చింది. సరోజినిని రక్షించుమని ప్రాధేయపడింది. సరోజిని విషయం ఆమెకెలా తెలిసిందా అనుకొని విస్తుపోయాను. అంతా తనకు తెలుసునంది. వెన్నెల ఉదయించే నాటిరాత్రిని కడసారిగా లత నా వైపుచూస్తూ కంటతడిపెట్టింది. కాకినాడ విడిచిపెట్టిన తరువాత ఆమె కన్నీరు విడువడం ఇదే ప్రథమం. అతి కష్టంమీద లతనువిడచి అరణ్యమార్గాన ప్రయాణమయ్యాను.

దారిలో ధ్యానమంతా సరోజనిపైననే ఉంది. లతయొక్క చమత్కారమూ, భావోద్రేకమూ, యుక్తిప్రయుక్తులూ అన్నిటికంటె ఆమె పవిత్రప్రణయం నన్ను ఆ రాత్రివేళ బలీయంగా ఆవరించాయి. ఈ బలం అంతా సరోజనివైపు వెట్టడానికే కృషి చేయమని లత ప్రబోధం. కాకినాడ రాగానే నేను ప్రప్రథమంగా చేసిన పని మామయ్యకు ఉత్తరం వ్రాయడం. కొన్నాళ్ళకు మామయ్య సరోజినిని ఒక్కతెనే మా యింటికి పంపాడు తాను మాత్రం రాలేదు. నేను ఇంకా లతతోనే ఉన్నానని మా వాళ్ళంతా వలివేసినట్లు మా ఇంటికి రావడం మానివేశారు. ఇంకటి తెలివిగల లోకం మా పజ్జకు రాకపోతే లోటులేదని నవ్వుకొన్నాను. సరోజినితో అనేక విధాలుగా నేనే నేరమూ చేయలేదని నచ్చచెప్పాలని ప్రయత్నించినాను. ఆమె ఎన్నడూ నా శీలాన్ని కించిత్తైనా శంకించలేదంటుంది. ఆమె ఎంతలేనన్నా లోలోన లతా నేనూ కొంతకాలం ప్రణయమయ జీవితాన్ని గడిపేమనే అపోహ ఆమెపైకి వ్యక్తంచేయకపోయినా లోలోన ఉండి తీగుతుందని నా అభిప్రాయం.

హిల్ షియర్

ఆరు రెట్లు ఎక్కువ పవరుకు
గేరు చేయబడిన లోహ కత్తెర



లోహపదార్థములను కోయవలెనన్న, మీకు హిల్షియర్ మిక్కిలి ఉపయోగకరముగను, సులభముగ పని ముగించుటకును తోడ్పడును. ప్రతి లోహవర్తకులు, కట్టడ నిర్మాతలు, ఇంజనీర్లు దీనినివాడుచున్నారు. దీనిని పనిలో [illegible]త్తెరమాదిరి ఉపయోగించవచ్చును. వెల రు. 90/-లు

90/- Nett.

లక్షణములు :

ఇది మేలైన మంచి ఉక్కుతో తయారుచేయబడినది.

దీని అన్ని భాగములు మిక్కిలి దగ్గరగా అమర్చబడి యున్నవి. దీని బ్లేడులు అనగా– అంచులు మేలైన ఉక్కుతో చేయబడి మంచి పదునుగను, దట్టమైన స్ప్రింగులు అమర్చబడియుండుటచే సందు పడనంత యున్నవి. 45 డిగ్రీల కోణమైనను వస్తువును పాడుచేయక సులభముగా కోయవచ్చును.

భారతదేశమునకు ప్రత్యేక డిస్ట్రిబ్యూటర్లు

ADDISON & CO. LTD.,
MADRAS, BANGALORE & WELLINGTON.